జాతీయ దినపత్రిక  Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :28 పేజీలు 8 వెల : 5    ఆదివారం 19 అక్టోబర్ 2025







## నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం

స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్‌తో వెళుతున్నాం

పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

2లో..



# జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

### ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి

### పార్టీ నేతలకు బాబు హితబోధ

అమరావతి: జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం.

గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు.

కొన్ని సూచనలు చేశారు.

## కల్తీమద్యం సూత్రధారులను వదిలేది లేదు

### మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు



అమరావతి: కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.



## నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

### సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం

అమరావతి:ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.



2లో..

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం

బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్



2లో..

## ప్రశాంతంగా బిసి బంద్

ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు

బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ



## గతాన్ని మరచి మాట్లాడొద్దు

**పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక**

లక్నో: పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితే చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూ రంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు.ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు.

### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో

# కోత విధిస్తాం



- తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు
- త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం
- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు.

2లో..

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

### బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




2లో..

## తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత

ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో..

## బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

### అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం

2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం



హైదరాబాద్: నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి.

రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం



విజయవాడ: నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం



ఖమ్మం: కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి

అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

విజయవాడ: ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టా÷-గ్గ్ం÷ట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

హైదరాబాద్:కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్స్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# ప్రశాంతంగా బిసి బంద్



**హైదరాబాద్:** ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**

న్యూఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబత ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు అఖిలపక్షం పార్టీల నేతృత్వంలో కోహెడలో బందు పాటించారు?

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోహెడ మండల కేంద్రంలో అఖిలపక్షం పార్టీలు కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, బిసి సంఘాల జేఏసీ స్వచ్ఛంద సంస్థల నేతృత్వంలో,బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరగాలని, కోరుతూ తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బందు పిలుపు మేరకు.. కోహెడ మండల కేంద్రంలో వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటుగా. స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులు, బందు పాటించి సంఘీభావం తెలిపారు.

మండల కేంద్రంలోని పుర వీధుల్లో అఖిలపక్షం నాయకులు బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరగాలని నినాదాలు చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా బందు నిర్వహించు కోనేల. కోహెడ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన అఖిలపక్ష పార్టీల నాయకులు.

## ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ స్పెషల్ స్కెచ్‌లు వేస్తోందా..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ స్పెషల్ స్కెచ్‌లు వే స్తోందా.?

తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ ఎన్నిక అధికార, ప్రతిపక్షాలకు అత్యంత కీలకంగా మారింది. బీఆర్ఎస్ తమ సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవాలని, కాంగ్రెస్ తమ అధికార బలాన్ని ప్రదర్శించాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికలో గెలుపు బీఆర్ఎస్ కు తమ బలం పెరిగిందనే సంకేతాలు పంపడంతో పాటు, వలసలు, కేడర్ లో మనోధైర్యం నింపే అవకాశం ఉందని భావిస్తోంది. అందుకే గులాబీ పార్టీ పకడ్బందీ వ్యూహాలు రచిస్తోంది. జూబ్లీహిల్స్ లో ముస్లిం మైనార్టీల ఓట్లు కీలకం కావడంతో, ఎంఐఎం కూడా ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించింది.

## పిడుగురాళ్లలో "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ

**ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా హాజరు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 18 :**



'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర" "స్వచ్ఛమైన గాలి మనందరి హక్కు" అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించటం, వాతావరణ కాలుష్యం నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొని జెండా ఊపి భారీ ర్యాలీని ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్ నుండి ప్రారంభిచారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక ఐలాండ్ సెంటర్ లో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం మీద ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) మురళి కృష్ణ, పిడుగురాళ్ల ఎమ్మార్వో మధుబాబు, పిడుగురాళ్ల మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, పిడుగురాళ్ల రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ పాల్గొన్నారు. అధికారులతో పాటు ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విధ్యుత్ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మేప్మా సిబ్బంది, ఆశ వర్కులు, మహిళలు, హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బందిపై ఉదాసీనత

**ఉదయం న్యూస్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఔట్సోర్సింగ్ సిబ్బంది నిధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి మెటీరియల్ నిధులు రావడానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగా గాను వారు కారణమే. పథకంలో ఇంత ప్రాధాన్యత కలిగిన సదరు సిబ్బందికి కనీస వేతనాలు కూడా దక్కడం లేదు. ఆ ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం గత ఏడేది డిసెంబర్లో ఇంటర్నల్ కమిటీని ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ నేటికీ నివేదిక ఇవ్వకపోవడం విచారకరం. డిప్యూటీ సీఎం చొరవ తీసుకొని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్ తో చర్చలు జరిపితే తప్ప ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్య పరిష్కారమయ్యేలా కనిపించడం లేదు. ప్రస్తుతం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు కేవలం 13000 నుంచి 15,865 రూపాయల వరకు మాత్రమే గౌరవ వేతనాన్ని చెల్లిస్తోంది. 2019 వారి జీతాల పెంపును పాలకులు విస్మరించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే కేవలం గౌరవం వేతనంతో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకంలోని ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను. ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ వారికి తల్లికి వందనం రేషన్ కార్డులు, పింఛన్ వంటి అనేక సదుపాయాలను అధికారులు నిలిపివేశారు. దీంతో రాష్ట్రంలోని దాదాపు 2000 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్టుకూరు తెలుగుదేశం నాయకుడు మిలిటరీ సురేష్ అన్నారు. సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ నిబంధన ప్రకారం, మూడేళ్లు సర్వీస్ పూర్తయ్యాక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయిలుగా మార్చాలి. కానీ 9 ఏళ్లు గడిచిన ఆ నిబంధనలేవి అమ్ములు కావడం లేదు. దీంతో సదరు ఉద్యోగులు ఇంక్రిమెంట్లు కూడా కోల్పోవాల్సి దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఉపాధిలోని అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మిల్టీ సురేష్ కోరారు.

# బీసీలపై బిజెపి ప్రభుత్వం నిరంకుశ ప్రవర్తన నిరసిస్తూ వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బంద్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుష ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ బందు కార్యక్రమంలో.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులతో పాటు వనపర్తి క్యాంపు కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టి యూకో బ్యాంక్ గాంధీ చౌక్ కమాన్ గవర్నమెంట్ హాస్పిటల్ వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ బస్టాండ్ రామాలయం నుంచి తిరుగు తూ ఆర్టీసీ డిపో రాజు చౌరస్తాకు చేరుకొని బందులో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కరపత్రాలను విడుదల చేసిన వైసిపి నాయకులు.**

**కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజలు మద్దతు పలకాలి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున తుగ్గలి నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపి నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని, నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని, లక్షల కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలు దోచుకోవడం మొదలు పెడతారని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నడపడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయని వారు తెలియజేశారు.ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీలు ఉంటే ప్రజలకు మెరుగైన ఉచిత విద్య,వైద్యం అందుతుందని, ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణను వెనుక తీసుకొని మెడికల్ కాలేజ్లను ప్రభుత్వమే నడపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ప్రజల ద్వారా ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు,వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి,టిఎండి హుస్సేన్, రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప, మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్, నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా,మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిద్దయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తికొండ మాజీ మహిళా ఎమ్మెల్యే పై దాడి చేయడం సిగ్గుచేటు

**దాడిని తీవ్రంగా ఖండించిన మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు.**

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వానికి సవాలు విసిరిన మండల వైసీపీ నాయకులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పత్తికొండ మాజీ మహిళ ఎమ్మెల్యే, ప్రస్తుత పత్తికొండ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కంగాటి శ్రీదేవి వాహనాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడం చాలా సిగ్గుచేటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురంహనుమంతు, వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు ముమ్మరంగా ప్రారంభించారు.ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రస్తుత పత్తికొండ వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి క్రిష్ణగిరి మండలం లోని అలంకొండ,కోవెలకొండ, చిట్యాల గ్రామాల యందు పోలీసుల అనుమతితో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం రోజున చిట్యాల గ్రామం నందు సాయంత్రం టిడిపి నాయకుడైన నక్క నాగరాజు వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే,ఎంపీపీ వెంకట్రామిరెడ్డి వాహనాలపై రాళ్లతో దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేయడం సరికాదని వారు తీవ్రంగా ఖండించారు.గత వైసిపి ప్రభుత్వం లో వైఎస్సార్సీపీ శ్రేణులు టిడిపి వారిపై ఎటువంటి దాడులను చేయలేదని వారు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు వైయస్సార్సీపి శ్రేణులు ఎటువంటి దాడులకు పాల్పడలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను పక్కాగా నెరవేర్చాలని వారు తెలియజేశారు.50 సంవత్సరాలు పైబడిన బీసీలకు పింఛను, నిరుద్యోగులకు

3000 రూపాయల నిరుద్యోగ భృతి,18%-%60 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి శ్రేణులపై ఇటువంటి దాడులను పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎండి హుస్సేన్,రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప,మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్,నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా, మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిద్దయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కరపత్రాలను విడుదల చేసిన వైసిపి నాయకులు.**

**కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజలు మద్దతు పలకాలి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున తుగ్గలి నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపి నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని, నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని, లక్షల కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలు దోచుకోవడం మొదలు పెడతారని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నడపడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయని వారు తెలియజేశారు.ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీలు ఉంటే ప్రజలకు మెరుగైన ఉచిత విద్య,వైద్యం అందుతుందని, ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణను వెనుక తీసుకొని మెడికల్ కాలేజ్లను ప్రభుత్వమే నడపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ప్రజల ద్వారా ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు,వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి,టిఎండి హుస్సేన్, రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప, మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్, నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా,మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిద్దయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ పోచ రవీంద్రారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ప్రముఖ సామాజిక కార్యకర్తగా వనపర్తి జిల్లా మున్సిపల్ మరియు జిల్లా స్థాయి అవార్డు గ్రహీత అత్యధిక సార్లు రక్త దానం చేసిన వ్యక్తి గా ఐదు సార్లు గవర్నర్ల చే సన్మానం పొందిన పోచా రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ వాకిటి శ్రీధర్ రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ ధర్మారెడ్డి రాఘవరెడ్డి తదిరులతో కలిసి ఘనంగా సత్కరించారు.

# రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం కావాలి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా. ఆళ్లగడ్డ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ శనివారం రోజున జనసేన కార్యాలయంలో మాట్లాడుతూ. రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం పెంచేందుకు సేనతో సేనాని అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత.పవన్ కళ్యాణ్ చేపట్టడం జరిగిందని. దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ను సోషల్ మీడియా ద్వారా తెలిపారని రాజకీయ వ్యవస్థలో నవతరం, యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కోరుకునే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలను సొంత ఊరికి అందించే అవకాశం కల్పించేందుకు అధినేత సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం అంటూ జనసేన పార్టీ వినూత్న కార్యక్రమం నిర్వహిస్తోందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతీ, యువకులు వారికి నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశం ఉంటుందని కావున జనసేన కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉండాలని మాబు హుస్సేన్ తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# 42% బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన NSUI నాయకులు.





ఉదయం న్యూస్ వనపర్తి.

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (%BC%లకు)42% రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ చేయడం జరిగింది. బీసీల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్‌ను, కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించడం తో వనపర్తి శాసనసభ్యులు . తూడి మేఘారెడ్డి మరియు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,%NSUI% యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.%NSUI% నాయకులు వనపర్తి పట్టణంలో బంద్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి క్రింది విధంగా చర్యలు చేపట్టారు. విద్యా సంస్థలు బంద్ స్కూళ్లు మరియు కాలేజీల వద్దకు %చీూఖ×% నాయకులు ఉదయాన్నే వెళ్లి, బీసీల న్యాయమైన డిమాండ్‌కు మద్దతుగా వాటిని మూసివేయించారు. విద్యార్థులు మరియు బోధనా సిబ్బంది బంద్‌కు సహకరించాలని కోరారు.వాణిజ్య కార్యకలాపాలు నిలిపివేత పట్టణంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలలో తిరిగి, పెద్ద షాపింగ్ మాల్స్ మరియు అన్ని రకాల షాపులను మూసివేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బంద్‌కు మద్దతుగా చాలావరకు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. రవాణా స్తంభన. ఆర్టీసీ బస్సులు రోడ్డుపైకి రాకుండా బస్టాండ్‌ల వద్ద మరియు ప్రధాన కూడళ్లలో %NSUI% నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. దీని ఫలితంగా పట్టణంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజారవాణా పూర్తిగా నిలిచిపోయింది. నిరసన ప్రదర్శనలు.%NSUI% పట్టణ కాంగ్రెస్ శ్రేణులు కలిసి పెద్ద ఎత్తున 500 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. "బీసీలకు న్యాయం చేయాలి" మేము అంత – మాకు అంత42% రిజర్వేషన్లు మా హక్కువంటి నినాదాలు చేస్తూ బీసీల హక్కుల పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ విధంగా, వనపర్తి పట్టణంలో 42% బీసీ బంద్ కార్యక్రమం %NSUI% నాయకుల చొరవతో విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా %NSUI% నాయకులు బి. శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర , అనిల్ , శివ , అబ్రార్ , మాథన్ , భాను , నరేష్ , శ్రీకాంత్ ,అశోక్ , సిద్ధు, శంకర్ , లక్ష్య , మల్లేష్ , చందు , శరత్ , తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాల యందు ఇంటర్ కాలేజీ యేట్ టోర్నమెంట్ షటిల్ బ్యాడ్మింటన్ మెన్స్ ఉమెన్స్ కార్యక్రమం విజయవంతం

కళాశాల చైర్మన్ డాక్టర్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి



నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం నాడు ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ షటిల్ బ్యాడ్మింటన్ మెన్స్ %ఉ% ఉమెన్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి , కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి డీన్ ఆఫ్ అకాడమి క్స్ ప్రగతి రెడ్డి డాక్టర్ కె.వి శివ కిషోర్ ( సెక్రటరీ ఆఫ్ స్పోర్ట్స్ అడ్వైసరీ బోర్డు), శ్రీనివాస్ (గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్), ప్రకాష్ (పి ఈ డి ఉస్మానియా కాలేజ్ ), నాగార్జున (పి ఈ డి, కోచ్), ఇద్రుస్ (పి ఈ డి) మరియు షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొంటున్న విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో ఉస్మానియా కాలేజ్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రాయలసీమ యూనివర్సిటీ డిగ్రీ కాలేజ్ (కర్నూల్), రామకృష్ణ డిగ్రీ కాలేజ్ (నంద్యాల) ,ఇలా 9 కాలేజ్ విద్యార్థులు ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొన్నారు.
కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి నా అభినందనలు, గెలుపు ఓటమి అనేది మనకు ముఖ్యం కాదు, పాల్గొనడం ముఖ్యం. ఇంటర్ కాలేజి టోర్నమెంట్ అనేది కేవలం మీకు ఒక కామా లాంటి ది మాత్రమే ఇది ఫుల్ స్టాప్ కాదు, ఈ టోర్నమెంట్స్ ఈరోజు తోనే ముగింపు కాదు ఇంకా ఇలాంటి టోర్నమెంట్ ఎన్నో జరుగుతాయి, మీరు నిరుత్సాహపడకుండా ఇంకా వాటిలో కూడా పాల్గొని మీ ప్రతిభను చూపించుకోండి. అలాగే క్రీడలు అనేవి ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనవి. మీరు మీ రోజులో మొబైల్ కి కేటాయించే సమయాన్ని ఇటువంటి క్రీడల పైన చూపిస్తే మీకు మీ జ్ఞాపకశక్తి మరియు మీ శరీరం ఫిట్నెస్ గా కూడా ఉంటుంది. అలాగే ఈరోజు జరిగిన టోర్నమెంట్లో మెన్స్ అండ్ ఉమెన్స్ శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయం సాధించడం నాకు మరియు మా కళాశాల కి ఎంతో ఆనందంగా, గత 12 సంవత్సరాల గా మెన్స్ టోర్నమెంట్లో మరియు 10 సంవత్సరాలుగా ఉమెన్స్ టోర్నమెంట్ లో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయాన్ని సాధించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది ఇలాగే అందరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వచ్చి క్రీడలలో పాల్గొంటూ వారిని నైపుణ్యాన్ని చూపించాలని తెలియజేశారు.
శివ కిషోర్ మాట్లాడుతూ ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో విన్నర్స్ మరియు రన్నర్స్ నిలిచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు అలాగే మెన్స్ టోర్నమెంట్ కంటే ఉమెన్స్ టోర్నమెంట్ ఆసక్తికరంగా జరిగింది అని, ఆటల్లో పాల్గొనేటప్పుడు ఏదో ఆడాలి అన్నట్లు కాకుండా గెలవాలి అనే పట్టుదలతో ఆడాలి, మరియు విజయాన్ని సాధించిన విద్యార్థులు కూడా ఓవర్ కాన్ఫిడెన్స్ గా ఉండకండి అది మంచిది కాదు. మీకు ఈ క్రీడలో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉండడానికి మరియు మీ విద్యా రంగంలో ఉద్యోగాలు సంపాదించడానికి కూడా ఉపయోగపడతాయి. ఈ కళాశా లలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఎంతగానో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకొ స్తున్నారు ఇలాగే అందరూ ముందుకు రావాలి అని తెలిపారు.
శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ ఇంత చక్కగా ఈ టోర్నమెంట్ నిర్వాహన చేసిన రామకృష్ణ సార్ కి మా ఫిజికల్ ఎడ్యుకేషన్ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇంతక ముందు కూడా ఒక వారం రోజులపాటు ఉచితంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కోచింగ్ నిర్వహించారు దాని ద్వారా ఉద్యోగాలు కూడా వచ్చాయి. ఇక్కడ విద్యార్థులకు కూడా ఇటువంటి క్రీడల్లో పాల్గొనడానికి ఎన్నో సదుపాయాలు మరియు రామకృష్ణ గారి నుండి, హేమంత్ గారి నుండి ఎంతో ప్రోత్సాహం విద్యార్థులకు అందిస్తున్నారు. అటువంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిన బాధ్యత మీదే అని తెలిపారు.

# సెల్ ఫోన్ అత్యధిక వినియోగం మంచిది కాదు..

మాట్లాడుతున్న సూపర్వైజర్ సుశీల.

ఉదయం న్యూస్ చాగలమర్రి



సెల్ ఫోన్ అత్యధిక వినియోగం మంచిది కాదని చాగలమర్రి ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం గురుకుల పాఠశాల కళాశాలలో బాలికలకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. సైబర్ క్రైమ్, లింగ వివక్ష హైపర్ అంశాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికలు ప్రస్తుత సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి



ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబిక, త్రివేణి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:** బాలికలందరూ ప్రస్తుత సమాజం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబిక,త్రివేణి లు తెలియజేశారు. శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక కస్తూరిబా పాఠశాల యందు అంతర్జాతీయ బాలిక దినోత్సవంపై అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు.అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వారు అమ్మాయిలు ఏ విధంగా తమను తాము రక్షించుకోవాలి,ఎటువంటి ఆహారాలు స్వీకరించాలని వారు అవగాహన కల్పించారు.ఈ వయసులో వచ్చే రక్తహీనతను ఏ విధంగా ఎదుర్కోవాలో, మంచి చదువులు చదివి తమ కాళ్ళ మీద తాము ఏ విధంగా నిలబడాలో వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు.అలాగే పిల్లలతో అక్కడే మ్యూజికల్ చైర్స్ ఆటను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ షాహిన్,అంగన్వాడీ టీచర్లు కాంతమ్మ, రమీజా,బోధన సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాల నందు ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్




బాల అకాడమీ పాఠశాలలో శనివారం రంగులు – ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆ హ్లా ద క ర ం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరెస్పాండెంట్ ఎం జీవిరవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చింది. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎంజీవిరవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి?

తెలుగుదేశం పార్టీ ఐవిఆర్ సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి భారీ మెజార్టీ
మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే సూర్యనారాయణ రెడ్డి
సూర్యనారాయణ రెడ్డి బలమైన నేత
ఆయన స్వగ్రామం బద్వేలు నియోజకవర్గం వేములూరు

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు తెలుగుదేశం పార్టీ పగ్గాలు డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది బద్వేల్ నియోజకవర్గం వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే జరిగింది దాదాపు 35 సంవత్సరాలుగా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన మొదటినుంచి క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు ఇది ఎవరు కాదని సత్యం ఇటువంటి వ్యక్తికి బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం యోచిస్తుంది తెలుగుదేశం పార్టీలోనూ ఇదే చర్చ కొన్ని రోజులుగా జరుగుతుంది గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి జీవించి ఉన్నంతకాలం బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు ఆయన చనిపోయిన తర్వాత ఆయన ఏకైక కూతురు విజయమ్మ ఉప ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు అదే తెలుగుదేశం పార్టీకి బద్వేల్ అసెంబ్లీలో చివరి విజయం ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇది కూడా పార్టీ అధిష్టానం గుర్తించింది బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఉన్నారు విజయమ్మ రితేష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లో పార్టీని నడిపిస్తూ ఉంటారు బద్వేల్ అసెంబ్లీ అంటేనే వీరారెడ్డి గుర్తుకొస్తారు 2001 ఎన్నికల ముందు వరకు బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది ఇప్పుడు నియోజవర్గం వైసీపీకి వన్ సైడ్ అయింది కేవలం తెలుగుదేశం పార్టీ తప్పిదాలు ముఖ్య నేతల కుల పిచ్చి అహంకారం కారణంగానే తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ఓట్లను పోగొట్టుకుంది అంతేగాక బద్వేలు తెలుగుదేశం పార్టీలో భజన బృందాల బెడద ఎక్కువగా ఉంది కనీసం 10 ఓట్లు కూడా పార్టీకి సంపాదించే లేని మినీ నాయకులు కొందరు ముఖ్య నాయకులను అంటిపెట్టుకొని తమ పనులు చూసుకుంటారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం ఇప్పుడు పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం ఇందులో భాగంగానే రితీష్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్లు ఐ వి ఆర్ సర్వే ద్వారా చేస్తున్నట్లు సమాచారం ఇందులో ఎక్కువ శాతం సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు చూపినట్లు తెలిసింది జిల్లా పార్టీ వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి ఇంచార్జ్ మార్చుకపోతే తెలుగుదేశం పార్టీ బద్వేలు అసెంబ్లీలో మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని సూచనలతో కూడిన హెచ్చరికలు చేస్తున్నాయి

# నంద్యాల పట్టణ అభివృద్ధికి రూ. 75 లక్షలతో భూమి పూజ చేసిన మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్

నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్



నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందులో భాగంగా నేడు నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాలలో మొత్తం రూ. 75 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ భూమి పూజ చేశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా ఈ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు మంత్రి ఫరూక్ తెలియజేశారు. ముఖ్యంగా పట్టణంలోని మూడు ముఖ్యమైన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు.భూమి పూజ చేసిన పనుల వివరాలు:కుందు బ్రిడ్జి నుంచి పెట్రోల్ బంక్ వరకు ప్యాచ్ వర్క్ రూ. 20 లక్షల వ్యయంతో కుందు బ్రిడ్జి నుండి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులకు భూమి పూజ జరిగిందని. ఈ ప్యాచ్ వర్క్ పూర్తయితే ఆ మార్గంలో రాకపోకలు సులభతరం అవుతాయన్నారు
వైఎస్ఆర్ నగర్ నివాసితులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు రూ. 15 లక్షల అంచనా వ్యయంతో సిసి (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఈ సిసి రోడ్డు వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగిస్తుందన్నారుఆటో నగర్ ప్రాంతంలో రూ. 40 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశామని . ఈ గ్రావెల్ రోడ్డు ఏర్పాటుతో ఆటోనగర్‌లోని రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు మొత్తంగా రూ. 75 లక్షలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, ఆటోనగర్ ప్రాంతాల రూపురేఖలను మార్చడంతో పాటు, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని మంత్రి ఫరూక్ తెలిపారు . అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు , మహేష్, గోవిందు నాయుడు , మరాఠీ సూరి , కామిని మల్లికార్జున, షేక్ మున్న , నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాస్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నందం బాబురావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్

'స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం' అనే లక్ష్యంతో నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నంద్యాల నందమూరి నగర్ 37వ వార్డులో విస్తృతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, 'క్లీన్ ఎయిర్ ఏపీ – గ్రీన్ ఏపీ' నినాదంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని పెంచడానికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. 'స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి వరం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అందరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించేలా చూడాలన్నారు. అనంతరం, మంత్రివర్యులు 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, 37వ వార్డు బూత్ ఇన్చార్జిలు నారాయణ, చందు, ఖలీల్, షబ్బీర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద నాయుడు, కామిని మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాసు , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, డైరెక్టర్ మునియర్ ఖలీల్, షేక్ మున్న , నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు నందం బాబురావు, ఖాజా శంకర్, సౌభాగ్య మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పత్తికొండ మాజీ మహిళా ఎమ్మెల్యే పై దాడి చేయడం సిగ్గుచేటు

**దాడిని తీవ్రంగా ఖండించిన మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు.**

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వానికి సవాలు విసిరిన మండల వైసీపీ నాయకులు.**

తుగ్గలి:ఉదయం న్యూస్:



పత్తికొండ మాజీ మహిళ ఎమ్మెల్యే, ప్రస్తుత పత్తికొండ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కంగాటి శ్రీదేవి వాహనాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడం చాలా సిగ్గుచేటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురంహనుమంతు, వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు ముమ్మరంగా ప్రారంభించారు.ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రస్తుత పత్తికొండ వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి క్రిష్ణగిరి మండలం లోని అలంకొండ,కోవెలకొండ, చిట్యాల గ్రామాల యందు పోలీసుల అనుమతితో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం రోజున చిట్యాల గ్రామం నందు సాయంత్రం టిడిపి నాయకుడైన నక్క నాగరాజు వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే,ఎంపీపీ వెంకట్రామిరెడ్డి వాహనాలపై రాళ్లతో దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేయడం సరికాదని వారు తీవ్రంగా ఖండించారు.గత వైసిపి ప్రభుత్వం లో వైఎస్సార్సీపీ శ్రేణులు టిడిపి వారిపై ఎటువంటి దాడులను చేయలేదని వారు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు వైయస్సార్సీపి శ్రేణులు ఎటువంటి దాడులకు పాల్పడలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను పక్కాగా నెరవేర్చాలని వారు తెలియజేశారు.50 సంవత్సరాలు పైబడిన బీసీలకు పింఛను, నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి,18%-%60
సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి శ్రేణులపై ఇటువంటి దాడులను పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎండి హుస్సేన్,రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప,మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్,నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా, మారెళ్ళ సుధాకర్ రెడ్డి,లింగన్న,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిద్దయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరివెళ్ళలో స్వర్ణ ఆంధ్ర - స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు:**

ఉదయం న్యూస్ శిరివెళ్ల



పెసరాయి చాంద్ బాషా: శిరివెళ్ళ:- -ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఈ కార్యక్రమం ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే ఈ శనివారం యందు క్లీన్ ఏయిర్ అనగా స్వచ్ఛమైన గాలి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పౌరులలో వాయు కాలుష్యము మరియు సంబంధిత ఆరోగ్య సమస్యలు తగ్గించాడానికి సమాజ స్థాయి చర్యలను ప్రోత్సహించే వాటిపై అవగాహన పెంపొందించుకోవాలి అని సూచించారు.అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు.పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా - ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, స్పెషల్ ఆఫీసర్ జిల్లా పిడి డ్వామా సూర్య నారాయణ , జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా, వార్డు మెంబర్ ముల్లా అన్వర్ బాషా మరియు ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొమురెల్లి మండల కేంద్రంలో పి హెచ్ సి ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమ అగ్రవాల్ శనివారం అకస్మాత్తుగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

# ఆర్థిక సహాయం కొరకు విన్నపము

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి







నా పేరు దూదేకుల మా భాష మాది పాములపాడు గ్రామం,పాములపాడు మండలం, నందికొట్కూరు నియోజకవర్గం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్..ఇటీవల టూ వీలర్ ప్రయాణంలో నా యొక్క బైకు వేం పెంట దగ్గర కిందపడి నేను మతిస్థిమితం లేకుండా పడటం జరిగింది. ఆ సమయంలో గ్రామస్తుల సహాయంతో 108 లో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించడం జరిగింది. ఆ తర్వాత అక్కడ కాకపోవటంతో నంద్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అక్కడ దాదాపుగా ఆరు లక్షల రూపాయలు ఖర్చు కావడం జరిగింది. అక్కడ కూడా నయం కాకపోవటంతో చెన్నైకి వెళ్లడం జరిగింది. చెన్నైలోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చేర్చడం జరిగింది. నాకు షుగర్ లెవెల్ ఎక్కువగా ఉండటంతో నా నోటిలోని దంతాలు పూర్తిగా తీసివేయటం జరిగింది. నా యొక్క ఎడమ కన్ను పూర్తిగా తీసివేయడం జరిగింది. మరియు ఎడమ చేయి, ఎడమ కాలు రెండు పూర్తిగా పనిచేయటం లేదు. చెన్నైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు 30 లక్షల రూపాయలు ఖర్చు కావడం జరిగింది. ప్రస్తుతం నేను వాటిని కూడా తీర్చలేని పరిస్థితుల్లో ఉన్నాను. ఇంత ఖర్చు చేసినా నా పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. కావున దయగలవారు నా పైన దయ చూపించి నాకు సహాయం చేయగలరు.
ప్రస్తుతం నేను నా భార్యను, నా కుమారుని, నా కూతురుని, పోషించలేని పరిస్థితిలో ఉన్నాను. నా భార్య బయటికి వెళ్లి ఏదో ఒక పని చేసి నన్ను నా కుటుంబాన్ని పోషించాలంటే ఆమె నాకు ప్రతి విషయంలో సేవ చేయాలి. నేను నడవలేని పరిస్థితిలో ఉన్నాను. కేవలం మంచం మీదనే అన్ని కార్యక్రమాలు చేయాల్సి పరిస్థితి ఉన్నది.
కావున ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నాయకులు, ఎవరైనా సహాయం చేయగలరని నేను మిమ్ములను అందరిని నా రెండు చేతులు జోడించి నమస్కరించి అడుగుతున్నాను. దయచేసి నాకు సహాయం చేసి నా కుటుంబాన్ని ఆదుకోగలరని మిమ్మల్ని అందరిని వేడుకొనుచున్నాను. దయచేసి దాతలు నాకు సహాయం చేయగలరని కోరుచున్నాను, దయచేసి దాతలు ఎవరైనా మీకు తోచిన సహాయం క్రింది నంబర్కు ఫోన్ పే చేసి సహాయం చేయగలరు. ఫోన్ పే నెంబర్.
వాడాల రవికుమార్.9866061431.. ????????

# ఖరీఫ్ కొనుగోళ్లు ఎప్పుడు మొదలు పెడతారు.?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



అక్టోబర్ 1వ తేదీన మొదలు కావాల్సిన కొనుగోళ్ల ప్రక్రియ, 18 రోజులైన మొదలు కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు.
రాష్ట్ర వ్యాప్తంగా 1490 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రభుత్వం చెప్పినా, కేవలం 5%-%6 కేంద్రాలలో మాత్రమే ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ నెలలో 6.89 లక్షల టన్నుల ధాన్యం కొనాలని లక్ష్యం పెట్టుకోగా, 18 రోజుల్లో కేవలం 336 టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసిన అధికారులు.అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా సతమతమవుతున్న రైతులు..సూర్యాపేట, నల్గొండ, నిజామాబాద్, కామారెడ్డి, జనగామ, కరీంనగర్, నారాయణపేట జిల్లాల్లో ఇంకా మొదలు కానీ కొనుగోలు ప్రక్రియ.కోతలకు అనుగుణంగా కేంద్రాలు ప్రారంభించామని ప్రభుత్వం తెలిపిందని చెబుతున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు.
గత ఖరీఫ్ సీజన్ ధాన్యం నిలువలు అలాగే ఉన్నాయని, మా గోడౌన్లలో చోటు లేదని చెబుతున్న రైస్ మిల్లర్లు.ఎన్ఎఫ్సీ ధాన్యం తీసుకోవడం లేదని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం, ధాన్యం తీసుకోవాలని చెప్పామని తెలిపిన ఎన్ఎఫ్సీ.ఇలా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటుండగా, ఆగం అవుతున్న రైతుల జీవితాలు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు.
వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతుందని, తక్కువ ధరకే వ్యాపారులకు అమ్ముకుంటున్నారని రైతుల ఆవేదన,ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ప్రభుత్వాన్ని కోరారు.

# పాములపాడు మండలంలో ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి




సమాజ సేవకు విశేష కృషి చేస్తున్న హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణకు ఘనంగా సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు. పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఏం.వెంకట రమేష్ ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణ, మండల కో ఆప్టేడ్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలీ, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న, తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు నిర్వహించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా సమాజ సేవకు విశేష కృషి చేస్తున్నందుకు పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్-ఎం.వి.రమణకు నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు- ఎం.వెంకట రమేష్, మండల కో ఆప్షన్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు-గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లు శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ ముందుగా నాయి బ్రాహ్మణులకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు పేరుపేరునా శ్రీ ధన్వంతరి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. నాయి బ్రాహ్మణ కులానికి సంబంధించిన ధన్వంతరి వివిధ రకాల చెట్లకు, మొక్కలకు పండిన దినుసులతో ప్రజలకు ఆయుర్వేద వైద్యం చేసే వాడని అన్నారు. ఆయన నాయి బ్రాహ్మణ కుల వృత్తికి మూలపురుషుడిగా, వైద్యుడిగా ఆయన ప్రసిద్ధి చెందారని,
ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ త్రయోదశి రోజున ధన్వంతరి జయంతిని జరుపుకుంటారని అన్నారు.
ఈ పండుగ దీపావళి పండుగకు రెండు రోజుల ముందు వస్తుందని తెలిపారు.
పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు క్షీరసాగర మథనం చేసినప్పుడు, చివరగా శ్రీమహావిష్ణువు అంశగా ధన్వంతరి భగవానుడు అమృత కలశాన్ని చేతబట్టుకొని సముద్రం నుండి ఉద్భవించారు. ఈయన అమృతాన్ని తీసుకురావడం వలన, ఆయుర్వేద వైద్య శాస్త్రానికి మూలపురుషుడిగా కీర్తించబడ్డారని అన్నారు.
భాగవత పురాణం ప్రకారం, ధన్వంతరి మహర్షి వైద్యం వలన ఆయురారోగ్యాలు, దీర్ఘాయుస్సు లభిస్తుందన్నారు. ఈ రోజున మందులు లేదా ఔషధాలను దానం చేయడం చాలా ప్రయోజనకరంగా భావిస్తారని అన్నారు. వైద్యులు మరియు విద్యార్థులు ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శివ, పెద్ద శేషన్న, చిన్న శేషన్న, కృష్ణ, ఎస్.జంషీర్ భాష, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బందులో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు.



ఉదయం న్యూస్ వనపర్తి.

బీసీల 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలు నేడు తలపెట్టిన తెలంగాణ రాష్ట్రబంధు కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ బంధు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,లు మాట్లాడుతూ బి సి లకు 42% రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్లు చట్టబద్ధత కల్పించి బీసీ బిల్లు ఆమోదం పొందుటకు కృషి చేయాలని కోరారు లేనిపక్షంలో బీసీలందరూ ఐక్యతతో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ బంధు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుసరమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ కంచరవి, అలేఖ్య తిరుమల్ కంచరవి భారతి ప్రేమ్నాత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జానంపేట శ్రీనివాసులు టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి మాజీ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు ఇమ్రాన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కోప్షన్ సభ్యులు ఇమ్రాన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జాత్ర నాయక్ మైనార్టీ అధ్యక్షులు జోయెబ్ డాక్టర్ డానియల్, మంద రాము సయ్యద్ జహంగీర్ సూర్యవంశం ముని కుమార్ బొడ్డుపల్లి సతీష్ కుమార్ నందిమల్ల సుబ్బు కొమ్ముల శ్రీను గాన్నోజ్ మోహన్ చారినందిమల్ల రమేష్, రైతు నాయకులు పేట తిరుపతయ్య తోట శ్రీను జానకి రాములు యాదయ్య జీప్ శ్రీను,రఘు, పోతులపల్లి వెంకటేష్ బజార్ నాయుడు వాటర్ సర్వీసింగ్ మహబూబ్ వికలాంగుల సంఘం నాయకులు గంధం కృష్ణయ్య తదితరులు పాల్గొని బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 2025 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ

ఉదయం న్యూస్ చాగలమర్రి



కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన చాగలమరి మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ చేసినట్టు పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి అనురాధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య సుబ్బరాయుడు సుధాకర్ గుప్తా కాత్యాయని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుమౌలాలి ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ నాయకులు నారాయణమూర్తి రవి ప్రకాష్ రెడ్డి మహబూబ్ బాషా సుబ్రహ్మణ్యం సురేష్ బాబు దాదా పీరు షరీఫ్ షాకీర్ రామ కృష్ణ శివరామచంద్రన్ దస్తగిరి శివరామకృష్ణ నర్సిరెడ్డి జైలాబుద్దిన్ వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు మహేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీ

ఉదయం న్యూస్ చాగలమర్రి

చాగలమర్రి మండలంలో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొంది పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయం చేయాలని మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో శనివారం టీచర్లతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ దాక్షాయిని ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. నూతన ఉపాధ్యాయులు రికార్డులను సక్రమంగా నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

# ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలి

**ఆడ పిల్లలకి ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలి**
**సమాజంలో ఆడపిల్ల, మగపిల్ల వాడు అనే వివక్ష ఉండకూడదు**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, అక్టోబర్ 18:- ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలన్నారు..శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాలికా విద్య ఏ విధంగా ఉంది అనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.. అక్షరాస్యత రేటు కూడా 100% ఉండాల్సింది జిల్లాలో 56 శాతమే ఉందన్నారు.. అక్షరాస్యత రేటు 100 శాతం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.. ఆడపిల్ల పుట్టిన మగపిల్లాడు పుట్టిన ఇద్దరు సమానమేనని ఆడపిల్ల ఎప్పుడు భారం అనుకోకూడదని కలెక్టర్ పేర్కొన్నారు... కలెక్టర్ గా, శాసనసభ్యులుగా, జిల్లా అధికారులుగా ఎక్కువ శాతం ఆడపిల్లలే ఉన్నారన్నారు.. ఆడపిల్లలను బాగా చదివించడంతోపాటు పౌష్టికాహారం బాగా పెట్టాలని కలెక్టర్ తెలిపారు.. ఇళ్లల్లో కూడా ఆడపిల్ల, మగ పిల్లవాడు అనే వివక్ష ఎప్పుడు చూపించకూడదన్నారు.. తన చిన్ననాటి స్నేహితురాలు 1990 కాలంలో అమెరికాకి తన స్నేహితురాలని పంపించి చదివిపించారని ఇప్పుడు తన ఉన్నత స్థానంలో ఉందన్నారు... వారి తల్లితండ్రులు కూడా అంత దూరం ఎందుకు అని పంపించకుంటే తను ఇప్పుడు ఆ స్థానంలో ఉండేది కాదన్నారు.. అందుకే ఆడపిల్లలకు చదువుకునే హక్కు కచ్చితంగా ఇవ్వాలన్నారు.. తను ఈరోజు కలెక్టర్ గా ఉన్నాను అంటే దానికి కారణం తన తల్లిగారని చెప్పారు..చదువుకునే ఆడపిల్ల కుటుంబంలో ఉండడం వల్ల కుటుంబం బాగుపడడంతోపాటు సమాజం కూడా బాగుపడుతుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో రాణించాలన్నారు...విద్యార్థి దశలో ఎక్కువ సమయం చదువు మీద కేటాయించాలన్నారు... సమయాన్ని ఎపుడు కూడా వృధా చేయకూడదన్నారు.... గడిచిన సమయం మరల తిరిగి రాదన్నారు... ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా యూనిఫాం, షూస్, బ్యాగ్, ఇస్తున్నారన్నారు.. అదే విధంగా మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కూడా పెడుతున్నారన్నారు... తల్లితండ్రులకు పిల్లల చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది 15 వేల రూపాయలు అందించారన్నారు.. పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు గాను విద్యా లక్ష్మీ అనే కార్యక్రమం ద్వారా లక్ష రూపాయల వరకు పావలా వడ్డీతో ఇస్తున్నారన్నారు.. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలన్నారు... టెక్నాలజీ ని మంచి కొరకు, చదువు కొరకు వినియోగించుకోవాలని సూచించారు... విద్యార్థులు అందరూ వారు వారు అనుకుంటున్న రంగంలో స్థిరపడడానికి కృషి చేయాలన్నారు... తల్లి తండ్రులు కూడా వారి పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.... అమ్మాయిల రక్షణ కొరకు స్త్రీ శక్తి అనే యాప్ కూడా తీసుకొని రావడం జరిగిందన్నారు...
కార్యక్రమం అనంతరం నాటకం, డాన్స్ వేసిన చిన్నారులకు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే బహుమానాలు అందజేశారు..

# పాణ్యం డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకుల సహకారంతో లైబ్రరీ ఏర్పాటు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు మరియు అధ్యాపకుల సహకారంతో లైబ్రరీ ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎంపీడీవో ప్రవీణ్ కుమార చేతులమీదుగా లైబ్రరీని ఏర్పాటను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమనికి అధ్యక్షత గా ముందుండి ప్రిన్సిపాల్ శోభా రాని గారి ఆధ్వర్యంలో లైబ్రరీ ఏర్పాటుకు విరాలుగా విరాళాలుగా 500 పుస్తకాలు సుమారు 80 వేల రూపాయలు విలువ గల పుస్తకాలను సేకరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాణ్యం ఎంఈఓ కోటయ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పివి రామన్ హై స్కూల్ హెడ్మాస్టర్ కె వెంకట రాములునాయక్ , పి ఎస్ సి అండ్ కె వి ఎస్ సి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నంద్యాల కామర్స్ అధ్యాపకులు శ్రీ డా. వెంకటేశ్వర్లు, కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం జిఎస్టి కార్యక్రమల అవగాహన నిర్వహించి విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారని శోభారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందము ఫారిదా మేడం, రమేష్ సార్, నరేష్ సార్, భాస్కర్, సార్, ఎన్ ఎస్ యు ఐ తీసుకున్నాం జిల్లా కార్యదర్శి, బత్తిని ప్రతాప్,, వేణు, రాజు, విగ్నేష్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలి

**కర్నూలు,అక్టోబర్ 18 :-**

సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఉండవలసిన వసతుల పై జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వసతి గృహాలలో విద్యార్థులకు పౌష్టికాహారము, సరైన గదులు, బాత్రూమ్స్, టాయిలెట్స్ తో పాటు మంచి వాతావరణం ఉండాలన్నారు. అవసరమైన అదనపు గదులు, టాయిలెట్ల నిర్మాణాలు లేదా మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాలలో నిరంతరం కరెంటు సౌకర్యం , నీటి సదుపాయం ఉండాలన్నారు.. నీటి ట్యాంకులను 15 రోజులకు పరిశుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాలకు సరఫరా చేసే నీటి నమూనాలను సేకరించి పరీక్షలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఇంజనీర్ ను ఆదేశించారు. వసతి గృహాలలో రాత్రులలో అవసరమైన వెలుతురు ఉండే విధంగా లైట్లు, వసతి గృహాల పరిసరాలలో వీధి దీపాలు, పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు పిచ్చి మొక్కలు లేని విధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వసతి గృహాలకు అవసరమైన మరమ్మతులు, నిర్మాణాలకు సొంత శాఖల ద్వారా నే కాకుండా సి ఎస్ ఆర్ ఫండ్స్ రూపంలో, ఎంపీ లాడ్స్ ద్వారా కూడా చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రాధిక , బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హాస్టల్స్ కోఆర్డినేటర్ శ్రీదేవి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబీహ పర్వీన్ ,డీఈవో శామ్యూల్ పాల్ , ఇన్ఫ్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి, అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి రేవతి జోత్స్న , ఆర్డబ్ల్యూఎస్ డీఈ అమల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ పుష్పరాజ్ , వెల్ఫేర్ శాఖల సూపరింటెండెట్ లు పాల్గొన్నారు.





జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డిటిసి శాంత కుమారి, ఆర్టీవో భరత్ , NREDCAP, డెవలప్మెంట్ ఆఫీసర్, వీరేంద్ర బాబు, పవన్ కుమార్, మంత్రాలయం ఈఓఆర్డి ఉపేంద్ర, ఎమ్మిగనూరు APSPDCL నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పట్టణంలో క్లీన్ ఎయిర్ కార్యక్రమాన్ని చేపట్టిన ఆర్డీవో చంద్రమోహన్...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన సైకిల్ ర్యాలీ.. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, పరిశ్రమలలో స్వచ్ఛమైన ఉత్పత్తి పద్ధతులు అవలంబించడం గాలి కాలుష్యాన్ని నివారించుటకై ప్రజల్లో అవగాహనపై సైకిల్ ర్యాలీ....ఈ కార్యక్రమానికి బద్వేల్ రూరల్ అర్బన్ సీఐ ఎస్ఐ లతోపాటు, మున్సిపల్ కమిషనర్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు...

# సంస్కృతాంధ్ర పండితులు జన్నాభట్ల ఇక లేరు

**గుంటూరు, అక్టోబర్ 18:**



సంస్కృతాంధ్ర పండితులు, రంగస్థల నటులు జన్నాభట్ల లక్ష్మీనారాయణ (65) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈయనకు సతీమణి, ముగ్గురు కుమారులు వున్నారు. ఒక వియ్యంకుడు శ్రీనివాస్ నకరికల్లులో 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతున్నారు.
కాగా, జన్నాభట్ల ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి వస్తుండగా, నరసరావుపేట సమీపంలో సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులకు తీసుకెళ్లినా, ఫలితం లేకపోయింది. రాత్రి 9 గంటల సమయంలో ఆయన కనుమూశారు. స్వస్థలం నూజెండ్లలో శనివారం అంత్యక్రియలు జరిగాయి.
ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తామిద్దరం కలిసి భాషాప్రవీణ ఐదేళ్ల కోర్సు పూర్తిచేశామని చెబుతూ, ఆ కళాశాల విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.
నరసరావుపేటలోని వివిధ విద్యాసంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా సంస్కృతాంధ్ర పండితులుగా పనిచేసిన జన్నాభట్ల, పౌరోహిత్యంలో క్షణం తీరికలేకుండా కాలం గడుపుతున్నారు. కొంతకాలం ఆయన నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగానూ పని చేశారు. రంగస్థల నటునిగా వివిధ పాత్రలకు జీవం పోయటం ద్వారా గొప్ప నటునిగా పేరొందారు. పట్టణ కళాకారుల సంఘంలో వివిధ పదవుల్లో అనేకానేక మంది పేద కళాకారులకు ఆయన పింఛన్లు మంజూరు చేయించారంటూ నిమ్మరాజు నివాళులర్పించారు.

# అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

**ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# బోధి పాఠశాలలో ఘనంగా ప్రీ-దీపావళి వేడుకలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 18 :**





పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో ప్రీ-దీపావళి సెలబ్రేషన్స్ శనివారం ఎంతో శోభాయమానంగా, ఆనందభరితంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణం అంతా రంగవల్లులు, దీపాలతో అలంకరించబడింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్న పిల్లలు ప్రదర్శించిన రామ్ పరివార్ మరియు ఏడవ తరగతి పిల్లలు ప్రదర్శించిన నరకాసుర వధ పలువురిని ఆకట్టుకుంది.పర్యావరణహిత దీపావళి గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ "గ్రీన్ దివాళి" సందేశాన్ని ప్రిన్సిపాల్ అందించారు. ఈ కార్యక్రమం చివర్లో పిల్లలు సురక్షితంగా క్రాకర్స్ పేల్చి పండుగ సందడిని ఆస్వాదించారు. అనంతరం వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

# జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం

**కర్నూలు, అక్టోబర్ 18:**

జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేశారని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులందరూ కష్టపడి పని చేశారని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను అభినందించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానమంత్రి పర్యటన విజయవంతం అయిన నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు బాగా చేశారని ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అందరూ అభినందిస్తున్నారని తెలిపారు..ఇందుకోసం కృషిచేసిన అధికారులు అందరికీ అభినందనలు అని కలెక్టర్ తెలిపారు.. సీపీఓ పీపీటీ లు బాగా చేశారని, ఆర్ అండ్ బి ఎస్ ఈ హెలిపాడ్, రోడ్ల నిర్మాణం, బారికేడింగ్ తదితర ఏర్పాట్లు బాగా చేశారని, అలాగే కర్నూలు ఆర్డీఓ బాగా సమన్వయం చేశారని, అలాగే పత్తికొండ ఆర్డీఓ, కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు తహసీల్దార్లు అకామడేషన్ కల్పించడం లో బాగా కృషి చేశారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆర్టీసీ ఆర్ఎం, డిటిసి లు బస్సులు ఏర్పాటు చేయడం లో మంచి చర్యలు తీసుకున్నారని, అలాగే డిఆర్వో కూడా నిరంతరం అందుబాటు లో ఉండి ఎప్పటికప్పుడు అధికారులకు విధులు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చారని, డిపివో పారిశుధ్యం బాగా నిర్వహించారని కలెక్టర్ అభినందించారు. అలాగే పార్కింగ్ ఇంచార్జి లు హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ ఈ, హంద్రీనీవా ఎస్ ఈ, పంచాయతీరాజ్ ఎస్ ఈ, డిఇఓ, ఏపీఎస్పీ డీసీఎల్, మున్సిపల్ కమిషనర్లు, ఐ అండ్ పి ఆర్, డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఐఏఎస్ అధికారులకు నియమించిన లైజన్ ఆఫీసర్లు అందరూ బాగా పని చేశారని కలెక్టర్ అధికారులందర్నీ అభినందించారు.ప్రధానమంత్రి పర్యటన ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ మంచిగా మార్గదర్శకత్వం చేశారని కలెక్టర్ పేర్కొన్నారు.ఒక అబ్బాయి చనిపోవడం బాధాకరంపర్యటన లో ఒక అబ్బాయి చనిపోవడం బాధాకరం అని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సంఘటన దురదృష్టకరం అని, ఇలా జరిగి ఉండకూడదని బాధను వ్యక్తం చేశారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా సిద్ధం చేయండి.



**మేయర్ డాక్టర్ శిరీష**

నగరంలోని ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా(మినిట్స్)ను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. జరగబోవు కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న మినిట్స్ పై కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విబాగాల అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో అన్ని వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు తదితర వాటితో సిద్ధం చేసిన జాబితాను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రామానికంగా తీసుకుని వాటిని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని వార్డులకు ప్రాధాన్యతనిస్తూ జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆయా వార్డులోని కార్పొరేటర్లు ఇచ్చిన వినతులను, నగరంలో పర్యటించిన సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించేలా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులు చేసి తుది జాబితా సిద్ధం చేయాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, మేనేజర్ హాసిమ్, డి.ఈ లు, ఏసీపీ లు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కాలుష్యం అరికట్టి హరిత విప్లవం సృష్టించండి: ఎంపీడీఓ

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**





శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గాలి కాలుష్యం హరిత విప్లవం కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఈవో అశ్వినీ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పలు రకాలుగా సంభవించే గాలి కాలుశ్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గాలి లభించాలంటే మొక్కలు నాటి పెంచి పెద్ద చేసి పచ్చని వృక్షాలుగా సంరక్షించాలని పేర్కొన్నారు. గాలి కాలుష్యం కారణంగా సంభవించే అనారోగ్య పరిస్థితులను వివరించారు. పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని అన్నారు. ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ సుసంపన్నమైన ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన గాలి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ,వార్డు మెంబర్ ముల్లా అన్వర్, జనసేన పార్టీ నేత పెసరాయి చాంద్ బాషా, అంగన్వాడి ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలకి జ్ఞాపకశక్తి పెరగాలంటే...





చదివే పిల్లలకి జ్ఞాపకశక్తి ఉండడం వల్ల వారు చదువులో ముందుడడమే కాదు. జీవితంలోనూ ముందుంటారు. మరి అలా జ్ఞాపకశక్తి పెరగాలంటే వారికి మంచి పోషకాహారం ఇవాలి అందులో భాగంగానే నేడు పిల్లల జ్ఞాపకశక్తిని పెంచే ఫుడ్స్ గురించి తెలుసుకుందాం.

బ్లూ బెర్రీస్.. బెర్రీస్‌లో బ్లూ బెర్రీస్ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. పరిశోధన ప్రకారం, బ్లూ బెర్రీస్ ఆంథోసైనిన్స్ ఉత్తమ సహజ వనరులు. ఈ సమ్మేళనం బ్రెయిన్లోని న్యూరాన్ల తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి హెల్ప్ చేస్తుంది.

బ్రకోలీ.. పిల్లలకి బ్రకోలీ ఇవ్వడం కూడా చాలా మంచిది. దీనిలో విటమిన్ కె పుష్కలంగా ఉండి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. బ్రకోలీ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీని వల్ల శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సాయపడుతుంది.

డ్రైఫ్రూట్స్.. నట్స్, డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. రోజూ కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాంసకృత్తులు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వాల్‌నట్స్, పిస్తాలు, బాదం, జీడిపప్పులు పిల్లలకి తినిపించండి. దీని వల్ల పిల్లల నాడీ వ్యవస్థని ఆరోగ్యంగా ఉండడానికి డ్రై ఫ్రూట్స్ హెల్ప్ చేస్తాయి. చేపలు.. పిల్లలకి ఇచ్చే బెస్ట్ ఫుడ్స్‌లో చేపలు కూడా ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉన్న చేప పిల్లల అభివృద్ధికి చాలా మంచిది. ఈ కొవ్వు ఆమ్లాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్, పనితీరుకి చాలా మంచిది. ఒమేగా 3 అధికంగా ఉండే ఆహారాలు పిల్లలకి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కాబట్టి, పిల్లలకి రెగ్యులర్‌గా చేపలని తినిపించొచ్చు.



ఆకుకూరలు.. పిల్లలకు ఆకుకూరలు పెట్టడం చాలా మంచిది. ఆకుకూరలు జీవక్రియని పెంచుతాయి. ఇది త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి పోషకాలను అందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పాలకూరలో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచే విటమిన్లు, ఖనిజాలకి మూలం.

గుడ్డు.. పిల్లలకి ప్రతిరోజూ గుడ్లు ఇవ్వడం చాలా మంచిది. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది. ఇది పిల్లలకి పెట్టడం వల్ల వారికి శక్తి పెరుగుతుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు గుడ్లలో ఫోలేట్, ఫాస్పరస్, కాల్షియం, జింక్, సెలీనియంతో పాటు విటమిన్స్ ఎ, బి2, బి5, బి6, డి, ఇ, కెలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌ని ప్రోత్సహిస్తాయి.

# విటమిన్ డి అందాలంటే ఇవి తినండి..




బాడీలో విటమిన్ డి లోపం కారణంగా చాలా సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం ప్రపంచ జనాభాలో 13 శాతం వరకూ ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే అసలు విటమిన్ డి ఎందుకు అవసరం. రోజు ఎంత తినాలో ఎలా సమస్యని అధిగమించాలో ఇప్పుడు చూద్దాం.








విటమిన్ డి లోపం ఎందుకొస్తుంది..

విటమిన్ డి అంటే.. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్ ఇది కాల్షియం శోషణకి చాలా ముఖ్యమైనది. విటమిన్ డి ఆరోగ్య కణాల పెరుగుదలకు, ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తుంది. దీని వల్ల ఎముకల బలంగా మారతాయి. పిల్లల్లో రికెట్స్ వ్యాధిని రాకుండా చేస్తుంది. వయసు ఎక్కువగా ఉన్నవారిలో బోలు ఎముకల సమస్య నుంచి కాపాడుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది.

రోజుకి ఎంత విటమిన్ డి.. నేషనల్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ 600-800 సరిపోతుందని చెబుతోంది. రోజుకి 4000 విటమిన్ డి తీసుకోవడం చాలా మందికి అవసరమని చెబుతున్నారు. అయితే, కొంతమందికి రక్తస్థాయిలను పెంచడానికి తాత్కాలికంగా ఎక్కువ మోతాదులో అవసరం కావొచ్చు. నాన్ టాక్సిక్ అయినప్పటికీ, 4000 యొక్క దీర్ఘకాలిక మోతాదులు ఉత్తమంగా నివారించబడతాయి.

ఎండకి ఎందుకు ఉండాలంటే.. సూర్యరశ్మిని విటమిన్ డి అంటారు. సూర్యుని నుండి లభించే ఉత్తమ పోషకాల్లో ఒకటి. ఎండలో మనం ఉన్నప్పుడు విటమిన్ డి లభిస్తుంది. సూర్యుని నుండి లభించే ఎండ మనం ఆహారం ద్వారా తీసుకున్నదానికంటే రెండు రెట్లు ఎక్కువ. అయినా, ముదురు రంగు ఉన్నవారు మెలనిన్ ఉత్పత్తి పెరగడం వల్ల విటమిన్ డి ఉత్పత్తి తగ్గుతుంది. వృద్ధాప్యం తర్వాత చర్మంలో విటమిన్ డి సహజంగా తగ్గుతుంది. ఎండ ఉన్న ప్రదేశాల్లో ఉన్నవారికి విటమిన్ డి లోపం ఉండదు. రోజుకి ఎంతసేపు ఎండలో.. రోజువారీ విటమిన్ డి కోసం కేవలం 8 నుంచి 15 నిమిషాల వరకూ ఎండలో ఉంటే చాల్నా. ముదురు రంగు ఉన్నవారికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే, 15 నిమిషాల కంటే ఎక్కువసమయం ఉండొద్దు. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ తినాలి. అవేంటో చూద్దాం.

ఫ్యాటీ ఫిష్.. సీ ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. చేపల రకాన్ని బట్టి విటమిన్ డి కంటెంట్ మారుతుంది. అందులో ట్యూనా చేప, మాకేరెల్, గుల్లలు, రొమ్యులు, సార్డినెస్, అంకోవిస్, వీటన్నింటిలో ఒమేగా 3 ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.



పుట్టగొడుగులు.. పుట్టగొడుగుల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా అడవీ ప్రాంతంలో పెరిగిన పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధిక స్థాయిలో ఉంటుంది. విషపూరిత కారకాలను నివారించడానికి నేచురల్ పుట్టగొడుగులని తినడం మంచిది. గుడ్లు.. సహజంగానే విటమిన్ డి లభించే ఫుడ్స్‌లో గుడ్డు సొన కూడా ఒకటి కోడి జాతిని బట్టి గుడ్లలో విటమిన్ డి పరిమాణం మారు తుంది. కాబట్టి, కచ్చితంగా రోజుకి ఓ గుడ్డు తినడం మంచిది. వీటితో పాటు.. ఆవుపాలు, సోయా పాలు, బాదం పాలు, పత్తి పాలు వంటి ప్లాంట్ బేస్డ్ మిల్క్ ప్రోడక్ట్స్, నారింజరసం, ధాన్యాలు, పెరుగు, విటమిన డి టోఫు వంటి ఫుడ్స్‌లోనూ ఉంటుంది.

# బాదం నూనెతో..

బాదం నూనెతో.. ప్రకాశవంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం..!



అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్ డేస్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్ ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై 65% వరకు తగ్గింపు మచ్చలేని, మృదువైన, ప్రకాశవంతమైన చర్మం.. ఒత్తైన, పట్టులాంటి పొడవైన జుట్టు కావాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, కాలుష్యం, ధూళి, దుమ్ము, సూర్యకిరణాలు, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చర్మ, కేశ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఆ కారణాల వల్ల చర్మం, జుట్టు నిస్తేజంగా, నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టి, అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బాదం నూనె సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే విటమిన్ 'ఇ', ఎ, మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్స్, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు మీ సౌందర్యాన్ని రక్షిస్తాయి.





చర్మ సమస్యలు దూరం.. చర్మంపై అప్లై చేసుకోవడానికి స్వీట్ బాదం నూనె మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ బాదం నూనెలో హైపోఅలర్జెనిక్ గుణాలు ఉంటాయి. బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది స్కిన్ ఇన్ఫ్లమేషన్, వాపు, చికాకు, దురద వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

మెరిసే చర్మం మీ సొంతం.. చర్మానికి రోజూ బాదం నూనె అప్లై చేసుకుంటే.. ప్రకాశవంతమైన, మృదువైన చర్మాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో మెండుగా ఉండే విటమిన్ ఇ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీన్ని తరచూ చర్మానికి అప్లై చేసుకుంటే.. చర్మం ఛాయ కూడా మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ముడతలు మాయం.. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.



డార్క్ సర్కిల్స్ దూరం.. ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య డార్క్ సర్కిల్స్. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తగ్గుతాయి.

చర్మం తాజాగా మారాలంటే.. కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. మీ చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుకో వాలంటే.. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.



హెయిర్ డ్యామేజ్ అయితే.. సూర్య కిరణాలు, కాలుష్యం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం , ఆలివ్ నూనెల్ని సమభాగాలుగా తీసుకొని మిక్స్ చేయండి. ఈ నూనెతో కుదుళ్లను మర్దన చేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండు సార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. బాదం నూనె హెయిర్ గ్రోత్కు అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడమే కాదు.. కేశాలకు కాంతినందిస్తుంది, మృదు వుగా మారుస్తుందని అంటున్నారు . వారానికి కనీసం రెండుసార్లు ఈ నూనెతో తల మర్దన చేసుకుని తలస్నానం చేస్తే.. ఒత్తైన జుట్టు సొంతం చేసు కోవచ్చు.



# ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఈ ఆసనాలు వేస్తే..!

గర్భిణుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న మహిళలు ముఖ్యంగా రెండో, మూడో త్రైమాసికాల్లో కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు జరగుతుందని నిపుణులు అంటున్నారు. యోగా ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే.. వెన్నునొప్పి, వాపు, నిద్రలేమి వంటి సమస్యలను దూరం చేయడానికి సహాయపడుతుంది. అయితే, గర్భిణులు యోగాసనాలు ప్రాక్టిస్ చేసే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మేలు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. సురక్షితం అని గుర్తుంచుకోండి. ప్రెగ్నెన్సీ సమయంలో ఏ యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మంచిదో ఈ స్టోరీలో చూసేయండి.

వృక్షాసనం.. సుఖ ప్రసవం కావడానికి కటి వలయం, పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారడం ఎంతో అవసరం. వృక్షాసనం వల్ల ఈ రెండు ప్రయోజనాలు చేకూరతాయి. అలాగే మానసిక ప్రశాంతతకు, శరీరం బ్యాలన్స్ అవడానికీ వృక్షాసనం తోడ్పడుతుంది.

ఇలా వేయండి.. వృక్షాసనం వేయడానికి.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు











**వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదు లుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయా మాలు చక్కగా ఉపయోగపడతాయి.**

కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచిది..

ఉష్ట్రాసనం.. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఉష్ట్రాసనం ప్రాక్టిస్ చేస్తే.. వెన్నెముకకు చక్కటి సపోర్ట్ లభిస్తుంది, భుజాలు, ఛాతీ, పిరుదులు.. వంటివి ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. ఇక డెలివరీ సమయంలో బేబీని బయటికి నెట్టేటప్పుడు కాళ్లు ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉంటే మనపై ఒత్తిడి అంత తగ్గుతుంది.

ఇలా వేయండి.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. శరీరం సహకరించినంత వరకే వంగండి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి.

వీరభద్రసనం.. ఈ భంగిమను సాధన చేయడం వల్ల కటి వలయంలోని కండరాలకు చక్కటి వ్యాయామం అంది అవి మరింత దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. తద్వారా ప్రసవం సమయంలో ఇబ్బందులు రావు.

ఇలా వేయండి.. రెండు కాళ్లూ కొంచెం దూరంగా పెట్టి సౌకర్యంగా ఉండేట్లు చూసుకోవాలి. ఎడమ పాదాన్ని వెనుకవైపునకు జరపాలి. కుడికాలు అలానే ఉండాలి. పిరుదులను వీలైనంత కిందికి వంచి, కుడి మోకాలిని 90 డిగ్రీలు వంచాలి. ఎడమ మోకాలు వంచకుండా తిన్నగానే ఉండాలి. రెండు చేతులూ భుజాలకు సమాంతరంగా చాచి ఉంచి ముందుకు చూస్తుండాలి. వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించి, రక్తప్రసరణను క్రమబద్ధీకరించి, జీవక్రియల్ని వేగవంతం చేస్తాయివి! ఈ క్రమంలో సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఒక్కో భంగిమలో సుమారు 10 సెకన్ల పాటు ఉండాలి.



## రశ్మిక మైసా సంగీత దర్శకుడుగా
# జేక్స్ బిజోయ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా' ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం' చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.



# సక్సెస్‌కు రవితేజ ఎదురుచూపు

31న వస్తున్న మాస్ జాతర

మాస్ మహారాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. 'నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్' వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో 'అనార్కలి' అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. 'నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ' సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు. ఇక రవితేజ చేయబోతున్న 78వ సినిమాను కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేస్తాడని సమాచారం. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాలను డైరెక్ట్ చేసిన కళ్యాణ్ శంకర్ నిజానికి 'టిల్లూ క్యూబ్' కు డైరెక్ట్ చేయాల్సి ఉంది. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తానని చెప్పారు. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్... ఆ సినిమాను పక్కన పెట్టి రవితేజతో ఓ సూపర్ హీరో మూవీ చేస్తాడని సమాచారం. సో... 'మాస్ జాతర' తర్వాత నాగవంశీ... రవితేజతో తీయబోయే సినిమా ఇది. ఇలా... వరుసగా నాలుగు డిఫరెంట్ జానర్స్ తో రవితేజ సినిమాలు చేస్తున్నాడు.

## వెట్రిమారన్ తెలుగు
# సామ్రాజ్యం
## ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల





తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి.



## కాంతారా చాప్టర్1కు
# దీపావళి వెలుగులు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది 'కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

## పెద్ది నుంచి త్వరలో
# లవ్ సాంగ్




దర్శకుడు బుచ్చిబాబు సానా రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు.



# వరుస సినిమాలతో అనుపమ దూకుడు

మరో రెండు సినిమాల విడుదల మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్' మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శుభం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాడ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం 'బైసన్' విడుదల కాబోతోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. 'బైసన్' తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది.



## రూ.60 కోట్లు డిపాజిట్ చేయమన్న కోర్టు..
## శిల్పాశెట్టి దంపతుల పిటిషన్ విత్‌డ్రా



విదేశీ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ శిల్పాశెట్టి దంపతులు బాంబే హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌ను వారు విత్‌డ్రా చేసుకున్నారు. ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో శిల్పాశెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరికి ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం లుకౌట్ నోటీసులు (ఎల్‌వోసీ) కూడా జారీ చేసింది. దాన్ని కొట్టివేయాలని కోరుతూ.. వృత్తిపరంగా విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ కొన్ని రోజుల క్రితం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు తిరస్కరించింది. ఒకవేళ దేశం విడిచి వెళ్లాలంటే ముందు రూ.60 కోట్లు డిపాజిట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,